తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 03 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

## ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు




### పంచాయితీ ఎన్నికలపై

# కమలం ఫోకస్



- రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది.
- ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి
- కొత్త జిల్లా అధ్యక్షులను ప్రకటించనున్న కమలం పార్టీ
- రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం

హైదరాబాద్

తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుం ది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి - మిగతా2లో

## తెలంగాణలో బీసీ జనాభా

# 46.25 శాతం

- 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక
- తెలంగాణలో 96.9 శాతం కులగణన సర్వే జరిగింది

హైదరాబాద్

కేబినెట్ సబ్ కమిటీకి కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు ఇచ్చారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులతో ప్రభుత్వం కులగణన సర్వే చేయించింది. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష - మిగతా3లో



## విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెరినిటీ మోడల్ హై స్కూల్ పాత్రను మరువలేము

- కాంగ్రెస్ పార్టీ నేతలు
- సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్
- సెరినిటీ విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నతమైన స్థానాలలో స్థిరపడినారు



## పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది.మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది.

## మందు ముట్టుకుంటే షాక్

**నిజామాబాద్ :** మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

### కరీంనగర్ టూ హైదరాబాద్

# రైల్వే లైన్ క్లియర్

**కరీంనగర్ :** తెలంగాణలో కనెక్టివిటీని పెంచడానికి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రాజెక్టులను చేపడుతోంది. దీంట్లో భాగంగానే మానేరు నదిపై బ్రిడ్జ్‌ను నిర్మించనున్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించినట్టు.. దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు రావడం చాలా ఈజీ.కరీంనగర్‌ను సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది.ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతున్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోందిమనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. సిద్దిపేట వరకు రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిద్దిపేట? సిరిసిల్ల మధ్య పనులు జరుగుతున్నాయి.



రైలు సిరిసిల్లకు చేరుకోవాలంటే మానేరు నదిని దాటాలి. సిరిసిల్ల శివారులోనే రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. అక్కడికి చేరుకునే మార్గానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ.అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు.. గతంలో గరిష్ట నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకుని.. అంతకంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకు డిజైన్ చేశారు. నదీ తీరంలో ఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బంది కాకుండా ఈ వంతెనను నిర్మించనున్నారు.ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

# చిట్టి వ్యాపారి వేధింపులకు వ్యక్తి మృతి

**-కట్టిన చిట్టి డబ్బులు 4 లక్షలు తిరిగి రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న బాధితుడు రమేష్**

కీసర/ఫిబ్రవరి/02(ప్రజా జ్యోతి)



కీసర పోలీస్ స్టేషన్ పరిధి కీసర గ్రామంలో కూతురు పెండ్లి కోసం చిట్టి రూపంలో జూపల్లి అశోక్ దగ్గర జమ చేసిన చిట్టి డబ్బులు తిరిగి రాకపోవడంతో జూపల్లి రమేష్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి , %=ఎవీ% ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. గతంలో ఇవే చిట్టి డబ్బుల కోసం మృతుడి భార్య జూపల్లి సరిత చనిపోవడం , రెండు సంవత్సరాల తరువాత భర్త రమేష్ మృతితో మృతుడి కుటుంబ రోడ్డున పడింది. మృతుడు రమేష్ సరిత దంపతులకు ఇద్దరు కూతుర్లు , తన తల్లిదండ్రుల చావుకి కీసర గ్రామానికి చెందిన చిట్టీల అశోక్ అనే వ్యక్తి కారణం అని కీసర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన మృతుడి కూతురు మహేశ్వరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# అభివృద్ధి, సంక్షేమమే నా ధ్యేయం

**-కొప్పుల నరసింహారెడ్డి**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని పవనగిరి కాలనీ ఫేస్ టు మరయు ఎల్లా రెడ్డి కాలనీ లో వ్యయం:- 47 లక్షలుతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్డును జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరయు కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేసినారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బొమ్మల గుడి రోడ్డు నుండి ఎల్లారెడ్డి కాలనీ,పవనగిరి కాలనీ ఫేస్ టు ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ - టు మరియు కేవీఎన్ రెడ్డి నగర్ కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఎన్నో సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న సి.సి రోడ్డును పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కాలనీ సంక్షేమ సభ్యులు కూడా శాలవతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్ నెంబర్ 11 మరియు మిగిలి ఉన్న రోడ్లను రెండు నెలలు పూర్తి చేస్తానని మరియు పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ ను కూడా ప్రారంభిస్తానని మరియు మిగిలి ఉన్న సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కృష్ణ గౌడ్.నరసింహ,వేణు గోపాల్ రెడ్డి, రామ్ గోపాల్, సత్యనారాయణ, వెంకటేష్,పవన్,సందీప్ రెడ్డి బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి,కోటయ్య, సాయిరామ్ గౌడ్,రమేష్ చారి,గుండు యాదగిరి గౌడ్,పారంద సాయి మరయు తదితరాలు పాల్గోన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెరినిటీ మోడల్ హై స్కూల్ పాత్రను మరువలేము







**-కాంగ్రెస్ పార్టీ నేతలు**

**-సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర వజ్రెష్ యాదవ్**

**-సెరినిటీ విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నతమైన స్థానాలలో స్థిరపడినారు**

కీసర/ఫిబ్రవరి/02(ప్రజా జ్యోతి)

పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాగారం సెరినిటీ హై స్కూల్ ఎంతో ముందంజలో ఉందని భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు సెరినిటీ మోడల్ హై స్కూల్ తనదైన పాత్రను మరువలేమని డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు శనివారం రాత్రి నాగారం సెరినిటీ మోడల్ హై స్కూల్ నిర్వహించిన వర్షకోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి తాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తమదైన గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫీజులు లేకుండా ఉచితముగా విద్యను అందించడంలో సెరినిటీ స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు రానున్న రోజుల్లో సెరినిటీ మోడల్ హై స్కూల్ ఇంత అంతా అంతై మరింత ముందుకు సాగాలి అన్నారు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో సెరినిటీ స్కూల్ నాణ్యమైన విద్యను అందించడంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ముందుకు నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ అనంతరెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ సెరినిటీ మోడల్ హై స్కూల్ స్పెషల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి సెక్రటరీ వసంత రెడ్డి అడ్మినిస్ట్రేటె ఆఫీసర్ సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు ఆలరించిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఓపికతో 6 గంటలు నుండి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులు విద్యార్థులు ఆలరించిన ప్రదర్శనలు తిలకించారు ఆటలు పాటలు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి విద్యార్థులకు సెరినిటీ మోడల్ హై స్కూల్ యాజమాన్యం భోజనాన్ని ఏర్పాటు చేసినారు అతిథులకు ఘన సన్మానం చేశారు సెరినిటీ మోడల్ హై స్కూల్ వర్షకోత్సవానికి హాజరైన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర జంగయ్య యాదవ్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మల్లేష్ యాదవ్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లకు నోముల జంగి రెడ్డి లు శాలువతో సత్కరించారు ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ కాలేజీకి ప్రభుత్వం అనుమతిని ఇప్పించాలని నోముల జంగి రెడ్డి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్ లను కోరగా అందుకు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చే ఇంటర్మీడియట్ కాలేజీని అనుమతించడానికి తమ వంతు సాయ శక్తుల కృషి చేస్తామని తోటకూర జంగయ్య యాదవ్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని జవహర్ నగర్ లో 240 కోట్ల రూపాయలతో మరో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని జంగయ్య యాదవ్ వెల్లడించారు విద్య వైద్యం పేదలకు అందించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వజ్రెష్ యాదవ్ లు వెల్లడించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నెలకొల్పడానికి ప్రణాళికలు చేస్తున్నారని అని అన్నారు.

# రన్ ఫర గర్ల్ చైల్డ్ కార్యక్రమములో ఐటీ మంత్రి దుద్దిరాల శ్రీధర్ బాబు పిఏసి చైర్మన్ గాంధీ







శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో సేవా భారతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె , 10కె, 21కె రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో ఐటీ,పరిశ్రమ, వాణిజ్యం శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఈ రోజు సేవా భారతి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో 5కె,10కె, 21కె రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనియం అని, బాలికలను సంరక్షించాలని, బాలికల రక్షణనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,మహిళ సాధికారికత సాధించాలని, మహిళల పట్ల వివక్ష నశించాలని ,మహిళలు అన్ని రంగాలలో సమానం అని నిరూపిస్తున్నారు అని ,మహిళలు స్వశక్తి తో ఎదగాలని,మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుంది అని ఎంతో మందికి స్ఫూర్తి గా నిలుస్తుంది అని , వృద్ధులు,యువత,చిన్న పిల్లలు పాల్గొనడం ఎంతో ఆనందయాకం అని , ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం ,ప్రశాంతత చేకూరుతుంది అని,మారిన జీవన శైలి లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలని, ఈ రన్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని,ఇది ఒక మంచి శుభపరిణామం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహకురాలు బాల లత, సేవా భారతి నిర్వాహకులు ఉష ,సునీత, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ వల్ల పేదలకు, కార్మికులకు, నిరుద్యోగులకు ఉపయోగం లేదు

**–సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి )**

శనివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ మేడిపండు లాగా పైకి మంచిగా ఉండి లోపల మొత్తం ఉత్తదేనని, బడ్జెట్ ప్రవేశ పెట్టడాని నిరసిస్తూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట శాఖ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ దేశ ప్రజలు పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతుంటే ఆ ధరలు తగ్గుదల గురించి మాట్లాడకుండా, నిరుద్యోగం పెరుగుతుంటే నిరుద్యోగుల సమస్యల గురించి మాట్లాడకుండా, ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని మాట్లాడకుండా, క్షీణిస్తున్న రూపాయి విలువ బలోపేతంపై చర్చించకుండా కేవలం పై పూతగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఢిల్లీ బీహార్ లాంటి రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగుల ఓట్లను సాధించడం పైనే దృష్టి పెట్టుకుని 12 లక్షల లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రద్దు అనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని దీనివల్ల కేవలం 7.5 కోట్ల మంది ప్రజలకు మాత్రమే ఉపయోగపడుతుంది కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి 60 శాతం జనాభా రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడేటువంటి ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదని ఇది కేవలం ప్రచార అర్భటానికి తప్ప ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదని, తెలంగాణకు ఎటువంటి నిధులను కేటాయించకుండా రాష్ట్రాల పైన కూడా సవతి ప్రేమను చూపిస్తుందని, తెలంగాణలో ఉన్నటువంటి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేక నిధులు సాధించడంలో విఫలమయ్యారని వెంటనే గత బడ్జెట్లో చెప్పినట్లు బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన విశ్వవిద్యాలయం, మూసి ప్రాజెక్టు సుందరీకరణ, మెట్రో కారిడార్, రీజినల్ రింగ్ రోడ్ కి నిధులు తీసుకురావాలని లేకపోతే రాజీనామా అది ఇచ్చి సన్యాసం పుచ్చుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్, సిపిఐ నాయకులు ఇమామ్, కొండన్న, ప్రభాకర్ నాగేష్ చారి, శ్రీనివాస్ చారి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు







**–చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ.**

**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి )**

తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రానికి దేశ బడ్జెట్లో అన్యాయం చేసిన కేంద్రం ప్రభుత్వం వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్రం పై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ కాంగ్రెస్ దళం టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజవర్గం కదలినా కాంగ్రెస్ సైన్యం. నుండి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ఆదివారం నాడు ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి.పొన్నం ప్రభాకర్,.సీతక్క,ఎమ్మెల్యేలు,చైర్మన్లు,నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ,బొంతు శ్రీదేవి,నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల నూతన పురపాలక సంఘంగా ఏర్పడిన సందర్భంగా మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపల్ లో కార్మికులకు జోవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ,ఈఎస్ఐ, పీఎఫ్, అమలు చేయాలనీ, బీమా సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విద్య అర్హులు అయినా వారికీ కంప్యూటర్ ఆపరేటర్స్ గా, జవాన్స్ గా అవకాశం కల్పించాలని, తదితర సమస్యలపై చర్చించడం జరిగింది. అదేవిదంగా మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న వారికీ సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. అలాగే గత 30 సంవత్సరాలనుండి నుండి కార్మికులు పరిశుధ్య పనులు చేస్తున్నారని వారి శ్రమను ప్రభుత్వం గుర్తించి పర్మనెంట్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లయ్య, నరేష్, దస్తగిరి,జనార్ధన్, నర్సింహా, కిష్టయ్య, బుచ్చయ్య, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మి, అన్ని వార్డుల కార్మికులు పాల్గొన్నారు

## ఇది భారత బడ్జెట్ కాదు... బీహార్ బడ్జెట్

**–బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా కేటాయించక పోవడంశోచనీయం**

**–తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పైసా కూడా కేటాయించలేదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ది లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అడిగిన వాటికి సంబంధించి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని గొల్ల జాన్ మండిపడ్డారు. రాష్ట్రం నుంచి గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కు కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి

**- విద్య కార్పొరేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి**

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి కుమార్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు అంతకంతకూ క్షీణించిపోతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తామని హామీనిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ మాటను ఎప్పుడో మర్చిపోయింది.బిజెపి ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేయడానికే బడ్జెట్ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునే చర్యల్లో భాగంగా బడ్జెట్ను ప్రవేశపెట్టారన్నారు. గతం కంటే విద్య రంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2 శాతం మాత్రమే పెంచారని 12467.39 కోట్ల నుంచి 12500 మాత్రమే విద్య రంగానికి నిధులు పెరిగాయి అన్నారు. ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా ఉందన్నారు. పాఠశాల విద్యకు 73 వేల కోట్ల నుండి 78 572 కోట్లకు నిధులు కేటాయించారు. 500 కోట్లు మాత్రమే పెంచారన్నారు. ఇలా బడ్జెట్లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు మండిపడ్డారు. ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025 26 బడ్జెట్ కోట్ల నుంచి 50077.95 కోట్లకు కేవలం ఐదు శాతం మాత్రమే పెంచారన్నారు. కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.

## బస్తీలలో కొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తా

**-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్ పరిధిలోని ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పలు సమస్యలను పరిశీలించారు. అపరిష్కృతంగా ఉన్న వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని బండి రమేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఓ చోట నాలా చాలా ఇరుకుగా ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకి మారింది దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నాలాని విస్తరించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ,బి బ్లాక్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే

**-టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే. దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు. 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ, తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరం అన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ప్రకటించిన 50,65,345 కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?... ప్రజల్లో ఎలా తిరుగుతారు? తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే.. దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోదీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం. గత పదేళ్ల మోదీ సర్కార్ పని తీరును చూసినట్లైతే ఇది కార్మిక, కర్షక, ప్రజా జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోంది అని అన్నారు.

## జోరందుకున్న పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం






**-అధ్యక్ష బరిలో దూసుకుపోతున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**-గెలుపు ఖాయం అంటున్న స్థానిక బస్తీ వాసులు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘంలో గత అధ్యక్షుడు ఎన్నో అవకతవకలు జరిపి లక్షల రూపాయలు దండుకున్నారని అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా జరుగుతుంది. అధ్యక్ష బరిలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ పులి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నో అవకతవకలు జరిగాయని, ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరగలేదని విమర్శించారు. ఒకసారి అవకాశం ఇస్తే పాపిరెడ్డి నగర్ కాలనీ నీ అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. మమ్మల్ని నమ్మి ఓటు వేస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈనెల 07న జరగనున్న వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో పులి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాల నరసయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శ్రీ కాంత్, రాజనర్సింహ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సునీల్, సాయి బాబా, వెంకటేశ్వర రెడ్డి, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెట్టీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, పాండు, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, కర్నాకర్ రెడ్డి, వెంకటేష్,స్వామి, నాగరాజు, రవి, శేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవి, సుదర్శన్, రాజేందర్, భూ లక్ష్మి, మంజుల, కృష్ణా రెడ్డి, బుచ్చి రెడ్డి, భాస్కర్, ప్రకాష్, శివ గుప్త, సోమి రెడ్డి, రాజు కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ముగింపు కార్యక్రమములు త్యాగరాజ స్వామికి ఘనమైన స్మృత్యంజలి

**-కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవుని వర్మ**





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):** సంస్కృతి ఫౌండేషన్ వారు ప్రసిద్ధ కర్ణాటక వాయులీన విద్వాంసులు, "నాదసుధార్ణవ" పద్మశ్రీ డా. అన్నవరపు రామస్వామి ని గురుసన్మానంతో గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని సంస్కృతి ఫౌండేషన్ తరపున గండపెండేరాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు, మామిడి హరికృష్ణ,ఇంటర్కాంటినెంటల్ చైర్మన్,సి.ఎల్. రాజం, శ్రీ కూచిబొట్ల ఆనంద్,సీఈఓ, ఏ ఐ ఆర్ ఏ యూనివర్సిటీ, కాలిఫోర్నియా పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా గా పాల్గొన్నారు.గురువు స్వయంగా చేసిన కృషితో పాటుగా,వందలాది శిష్యులని తీర్చిదిద్దటం ద్వారా కూడా కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి వారు చేసిన అపారమైన సేవని గవర్నర్,విద్వాంసులు కొనియాడారు.ఆ పైన, దేశవిదేశాల నుంచివచ్చిన 600 మందికి పైగా సంగీతకారులు శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో కలిసికట్టుగా త్యాగరాజ స్వామి ఘనరాగ పంచరత్న కీర్తనలని ఆలపించారు. ప్రాంగణమంతా ఆ నాదంతో మార్మోగి, శ్రోతలకి ఒక అద్భుతమైన అనుభూతిని కలిగించింది. అదే సమయంలో హనుమత్సమేత సీతారామలక్ష్మణుల,త్యాగరాజ స్వామి ఉత్సవ మూర్తులకి అభిషేక సేవ,ప్రసిద్ధ చిత్రకారులు కూచి చే గాత్రచిత్రసమ్మేళనం జరిగాయి.అనంతరం ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసిన ఆనందమోహన్ ఓరుగంటి ఈనాటి కార్యక్రమంలో పాల్గొన్న విద్వాంసులని సన్మానించారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే సర్కార్ కు చావు డప్పే





**- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ**

**- వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయండి**

**- ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ**

**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం మల్కాపురం మరియు ఖానాపురం గ్రామంలో చేవెళ్ల మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ మాట్లాడుతూ..డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిద్దామని ఫిబ్రవరి 7న వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ సంకకు డప్పులు వేసుకొని దండోరా మోగిస్తూ హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే చావు డప్పు మోగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమంలో మాదిగలంతా ఐక్యంగా ఉండి మాదిగల సత్తా ఏంటో చూపాలన్నారు. మల్కాపురం గ్రామ నూతన గ్రామ కమిటీల ఎన్నిక గ్రామ అధ్యక్షునిగా గండు శాంతి కుమార్,ఉపాధ్యక్షుడు గండు ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గండు మహేందర్, కార్యదర్శులుగా గండు జయరాజ్, సుధాకర్,అధికార ప్రతినిధి : గండు అమృత రాజ్, సోషల్ మీడియా గండు అశోక్, కోశాధికారి గండు నాగేందర్. ఖానపురం గ్రామ కమిటీ గ్రామ అధ్యక్షులుగా గజ్జగని జశ్వంత్ ఉపాధ్యక్షుడు గజ్జగని మాణిక్యం ప్రధాన కార్యదర్శి గజ్జగని సుధాకర్ కార్యదర్శులుగా మినపల్లి శ్రీనివాస్/చిన్న పోచి హరిప్రసాద్, అధికార ప్రతినిధి మీనపల్లి నరసింహ సోషల్ మీడియా గజ్జగని ప్రకాష్ఎకోశాధికారి గజ్జగని వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చెనిగళ్ళ రమేష్ మాదిగ బోగ్ర అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్,బీఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరిక



**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ జోగు, నరేష్, ఎల్లెష్ అలకుంట, ప్రవీణ్ కుమార్ గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు. వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని



పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుమన్,మన్నే విష్ణు,మల్లేష్ జోగు,నరేష్,ఎల్లెష్ అలకుంట,ప్రవీణ్ కుమార్,వంశి,చిన్న, దేవేష్, మోహన్,విష్ణు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల దేవాలయానికి విరాళం

**-తొమ్మిది రేకుల గ్రామంలో శివపార్వతుల కళ్యాణమండపం భూమి పూజ**

**కేశంపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి**



కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో శివపార్వతుల దేవాలయంలో కళ్యాణ మండప భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు తొమ్మిది రేకుల దేవాలయ కమిటీ ఎమ్మెల్సీని సాధారణంగా ఆహ్వానించి సన్మానించారు అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వేద బ్రాహ్మణులచే మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి శివపార్వతుల కళ్యాణ మండపానికి ఒక లక్ష 11 వేల రూపాయలు విరాళం అందజేశారు దాతగా మంచి పేరున్న నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకునే అదృష్టం అందరికీ దక్కదని తనకు మాత్రం ఆ భగవంతుడే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తొమ్మిది రేకుల గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్ మాజీ ఎంపీటీసీ యాదయ్య ఉపసర్పంచ్ రామ్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు పతాల కృష్ణారెడ్డి పో మల్లపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు

# బోయినపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకువెళ్తా ..

**-ఫోటోరైటప్ ..**

**-బోయినపల్లి 1 వర్డ్ లో పర్యటిస్తున్న రామకృష్ణ తో టీంకు గౌడ్, బిజేపి శంకర్ .. 202**



**సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ 2(ప్రజా జ్యోతి ).**

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకు వెళ్తానని కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు జన్యావుల రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని లోని 1 వ వార్డ్ పరిధిలోని కంసారి బజార్, హనుమాన్ నగర్ లో ఆదివారం బోర్డు నామినేటెడ్ సభ్యుడు జన్యావుల రామకృష్ణ పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ప్రతీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కంసారి బజార్ , హనుమాన్ నగర్ చిన్న తొకట లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణా పనుల ను స్థానికుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం బస్తీ బాట లో కంసారి బజార్ ప్రజలకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తానని మాట ఇచ్చాను, ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు నిర్మాణా పనులు ప్రారంభించామని తెలిపారు. బిజెపి నాయకులు మాట మీద నిలబడతారని, ఒక్క సారి మాటిస్తే మాట నిలబెట్టుకునేందుకు ఎక్కడివరకైన వెళ్తారని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో జరుగుతున్న అభివృద్ధి అంతా కూడా బిజెపి నాయకులు, కార్యకర్తల నిరంతర కృషి వల్లేనని పేర్కొన్నారు కార్యక్రమంలో టీంకు గౌడ్ 1 వార్డ్ అధ్యక్షులు జైపాల్ రాకేష్, సీనియర్ నాయకులు బిజెపి శంకర్, సునీత, అనితా, సంతోష్ , దినేష్, సందీప్ హనుమాన్ నగర్ స్థానికులు గ్యారల కృష్ణ ,సంతోష్ ,శివాజీ, నరసింహ ,కిషన్, మేరు విఠల్ రావు, భగవాన్ సింగ్, మెరు అమరనాథ్, శుభం యాదవ్, అక్షయ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో ఢీకొని యూవకుడి మృతి ..

**సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ 2(ప్రజా జ్యోతి )..**

గత రెండు రోజులక్రితం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్ వద జరిగిన రోడ్ ప్రమాదం లో నాగరాజు(27) అనే యూవకుడు మృతి చెందాడని %ంఱ% గిరిధర్ తెలిపాడు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. సిక్ విలేజ్ మాడ్ ఫోర్డ్ కు చెందిన మృతుడు ర్యాపిడోలో పనిచేస్తుంటాడు. రోజులగే తన బైక్ పైన వెళ్తున్న క్రమం లో ఇంపీరియల్ గార్డెన్ వద యూటర్న్ చేస్తుండగా ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం అతని ద్విచక్రవాహనం ను ఢీకొట్టగ గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం స్థానికులు ఆసుపత్రికి తరలించారు , , తనకు ఏమీకాలేదంటు అతను ఇంటికి వెళ్లిపోయాడని మరుసటి రోజు ఆదివారం తెలవారు జామున ఉదయం అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు అతడిని తిరిగి ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతు నాగరాజు మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# భూగర్భ డ్రెయినేజీ నిర్మాణా పనులు ప్రారంభం ..

-ఫోటోరైటప్ ..

-కస్తూరి కాలనీ, ప్రోగ్రెసివ్ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రామకృష్ణ తో బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ 203..

సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ 2(ప్రజా జ్యోతి )..



కంటోంమ్నెట్ బోర్డు పరిధిలో ని 6 వార్డ్ కస్తూరి కాలనీ, ప్రోగ్రెసివ్ కాలనీల లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణా పనులు ఆదివారం ప్రారంభమైనవి ఈ కార్యాక్రమాలకు కంటోంమ్నెట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ , trs నాయకుడు స్థానిక 6 వ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రెయినేజీ నిర్మాణా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ గారికి ధన్యవాదాలు తెలిపారు అలాగే ఈ పని జరిగేందుకు కృషి చేసిన మాజీ బోర్డు మెంబర్ పాండు యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, బిజెపి వార్డ్ 6 అధ్యక్షులు ప్రతీక్ జైన్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, బాలు, స్థానికులు శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రావు, జగన్ మోహన్ రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్ రావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వర్ రెడ్డి నిధులతో రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణము

-ఫోటోరైటప్...

-భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు .జక్కుల మహేశ్వర్ రెడ్డి ,జ్ఞుఖఅనబఝుఝుజ 204



సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ 2(ప్రజా జ్యోతి ).

బోయినపల్లి ధోభి ఘాట్‌లో రజక సంఘనికి వాగ్దానం చేసిన విధంగా తన సొంత నిధులతో రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణము చేపడుతున్నట్లు కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు కంటోంమ్నెట్ బోర్డు 1 వ వార్డ్ పరిధిలోని బోయినపల్లి ధోభి ఘాట్‌లో రజకసంఘానికి నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తోకలిసి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. గతంలో రజక సంఘం సభ్యులకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణం పూర్తయ్యే వరకు నిధులు సమకూర్చుతామని తెలిపారు. అదేవిధంగా 1వ వార్డులోని న్యూ బోయినపల్లి ఆశీష్ గార్డెన్స్ ఏరియాలోని ప్రధాన రహదారి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం విషయమై కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ కు విజ్ఞప్తి పత్రం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా వార్డులోని ప్రధాన రహదారి నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్లు నిర్మించడానికి బోర్డు నుండి 50లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారుఈకార్యక్రమంలోరమేష్,రాజు,కిషోర్,వీర,కృష్ణ,రమేష్,నర్సింగ్,నర్సింగరావు,శ్రీనివాస్,సుబాష్,లీష్,నాగ,బాల్‌రాజ్,మధు,అశోక్,నరేందర్,నగేష్,హనుమంతు,పెంటన్న,ప్రభాకర్,సత్తయ్య,బాబన్న,మహేష్,సురేష్,రేణుక,రాజక్క,బుజ్జమ్మ,గంగమ్మ,మంగమ్మ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా గవర్నర్ బండారి దత్తాత్రేయ చేతుల మీదుగా 2025 రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్ రాంనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ అఖిల భారత యాదవ సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ సందన వేణి మహేంద్రనాథ్ యాదవ్ సంఘం తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాంనగర్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆయన చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి గొల్ల కురుమలకు సమస్యలు తీసుకువెళ్లి తగిన న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 19 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలకు చైర్మన్లుగా నియమించాలని గొర్రె కాపరులకు ప్రమాదవశాస్తూ మరణిస్తే జీవిత బీమా ద్వారా కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని 80% సబ్సిడీ ద్వారా ఎన్సీడీసీ నాబార్డ్ ద్వారా ప్రతి బడ్జెట్లో 5000 కోట్లు మంజూరు చేయాలని మినీ పాల డైరీలు ఇవ్వాలని పిడుగుపాటుకు చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ప్రతి జీవానికి 5000 అందించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో



ఉద్యోగ అవకాశాలు కలిపించలని అడవిలో పాడి పశువులు మేపుకొనుటకు అడవిలో హక్కును కల్పించాలని ప్రతి మండలంలో వారసంత ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్లకి నిధులుకేటాయించాలని ప్రతి జిల్లాకు ఒక మాంస విక్రియ మార్కెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల మంచిర్యాల జిల్లా నాయకులు పాయవేని మల్లేష్ యాదవ్ మహేష్ యాదవ్ గోపాల్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో ప్రకృతిని రక్షించండి అంబిర్ సరస్సును కాపాడండి అంటూ ర్యాలీ చేసిన ప్రజలు.

కుత్బుల్లాపూర్ feb2(ప్రజా జ్యోతి )

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ బతుకమ్మ ఘాటు వద్ద ఆదివారం ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని ప్రకృతిని రక్షించండి మరియు మన భవిష్యత్తును కాపాడండి అనే నినాదంతో ర్యాలీ చేసి అక్కడ ఉన్న నాన్ వెజ్ మార్కెట్లో ఉన్న వ్యర్థాలను చెరువులో కలపొద్దు అంటూ కొనుగోలుదారులు మరియు విక్రేతలకు గులాబీ పువ్వు ఇచ్చి మరీ అభ్యర్థన చేశారు. ఈ సరస్సు ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్య నెలకొంది, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులను దయచేసి ఆక్రమణలను తొలగించాలని కోరారు, కేపీహెచ్‌బీ సీఐ గులాబీ పూలు అందించిన చిన్న పిల్లలు మా తల్లిదండ్రులతో బయటకు వెళ్ళేటప్పుడు ఇక్కడ చాలా దుర్వాసన వస్తుంది, తలనొప్పి, వాంతులు వస్తునాయ్ సర్ దయచేసి మా భవిష్యత్తును కాపాడండి అని సిఐ గులాబీ పూలు అందించారు, నా వైపు నుండి నేను చేయగలిగినంత సహాయం చేస్తాను అని అన్నారు. ఇంత ప్రజానీకం వచ్చినా స్థానిక అధికారులు రాకపోవడం




పట్ల ప్రజలు బహిరంగంగానే ఈ దుకాణం ల అద్దెల వసూళ్లలో సిబ్బంది పాత్ర ఉందేమో అని చర్చించుకున్నారు అలాగే ప్రగతినగర్ ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ , నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు రాకపోవటం అంబిర్‌లేక్ ఆక్రమణల వైపు అధికారులెవరూ చోరవ చూపాకపోవడంతో సరస్సు దుస్థితి ఇలా నెలకొంది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రగతి నగర్ ప్రజలు, చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్స్ అందరు పాల్గొన్నారు.

# ఇంట్లో శుభకార్యాలు నిర్వహించుకోలేని వారికి బ్యాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతాయి...



-"శుభమస్తు" బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి) :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్ మహదేవ్ పురంలో నిర్వాహకులు కోటగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శుభమస్తు" బ్యాంకెట్ హాల్ ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాగు అనుగుణంగా ఇంట్లో శుభకార్యాలు నిర్వహించుకోలేని వారికి బ్యాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహదేవపురంలో ఇలాంటి బ్యాంకెట్ హాల్ సరసమైన ధరలకు అందిస్తున్న కొట్టగడ్డ శ్రీనివాస్ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలత



సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నరసింహ, టి యు డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టియుడబ్ల్యుజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, యువ నాయకులు కొలుకుల జైహింద్, జగద్గిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు మూసా ఖాన్, చిన్నా చౌదరి, మల్లేష్, శశిధర్, ఇమ్రాన్, అసిఫ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్ని విజేతలుగా నిలబెట్టేవి క్రీడా నైపుణ్యాలే






- కాంగ్రెస్ రాష్ట్ర యువ నేత మల్రెడ్డి అభిషేక్ రెడ్డి
- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
-క్రీడా సందోహం నడుమ ఏపిఎల్ క్రీడాపోటీలు ప్రారంభం

**యాచారం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**

క్రీడల్లో క్రీడాకారులు అత్యద్భుత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ రాష్ట్ర యువ నేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. అయ్యవారిగూడలో ఆదివారం ప్రభుత్వ ఉద్యోగులు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏపీఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ను క్రీడాకారుల క్రీడా సందోహం నడుమ అట్టహాసంగా అభిషేక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. క్రీడలు యువతలో స్నేహం, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూనే చదువుల పట్ల దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రధానంగా క్రీడాకారుల్ని విజేతలుగా నిలబెట్టేవి క్రీడా నైపుణ్యాలే అన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ కి స్పాన్సర్ గా నిలిచిన రామకృష్ణ, మహేందర్ ను , ప్రభుత్వ ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో తాళ్ల బాలశివుడు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై సిపిఎం నాయకుల అసంతృప్తి సెగలు







- బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నాయకులు
- కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ తెలంగాణ ఊసే లేని బడ్జెట్
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- దేశ ప్రజల బడ్జెట్ అని మోడీ చెప్పుకోవడం విడ్డూరం

**యాచారం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదంటూనే ఆదివారం మండల సిపిఎం పార్టీ శ్రేణుల అసంతృప్తి సెగలు వెల్లువెత్తినాయి. బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో మండల సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడారు. ఇది కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ అని పైపెచ్చు కేంద్ర బడ్జెట్ బడా కార్పోరేట్ల కొమ్ము కాసేలా ఉందని బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేదని మండిపడ్డారు. సామాన్య ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ఉండకపోవడంతో పైగా దేశ ప్రజల (కార్పొరేట్ల) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8 మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారన్నారు. బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆశాజనకంగా లేదన్నారు. బడ్జెట్ను ఉపసంహరించుకొని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ను మళ్లీ కేటాయించి ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, చందు నాయక్ , మండల కమిటీ సభ్యులు, కావలి జగన్, ఎం జె వినోద్, జంగయ్య, లాజర్, విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం

**జడ్చర్ల ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**



ఉద్యోగ వృత్తిలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ సర్వ సాధారణమని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. ఆదివారం రోజు జీనత్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణానికి చెందిన న్యాయవాది కొంగలి శ్రీకాంత్ తండ్రి గారు అయిన కొంగలి మోహన రాజు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జీఎస్టీ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులు ఉద్యోగులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి విధులను బాధ్యత రహితంగా నిర్వర్తించినప్పుడే ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు పేరు ప్రతిష్ట వస్తుందని సమాజానికి మేలు చేకూర్చే విధంగా ఉద్యోగ వృత్తి కొనసాగించాలని పలువురు ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం పదవి విరమణ చేసిన వారికి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొంగలి శ్రీకాంత్, కొంగలి నాగరాజు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరలో ఫంక్షన్ జరిగితే నిత్యం భారీగా ట్రాఫిక్ జామ్

- యజమానికి తెలపగా నిర్లక్ష్యంగా ఉన్నాడన్న ఊరెళ్ల గ్రామస్తులు
- ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఫంక్షన్ హాల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి





**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**

అక్కడ ఫంక్షన్ జరిగితే భారీగా ట్రాఫిక్ జామ్. ఫంక్షన్కు వచ్చిన వాళ్లు రోడ్డుపైన పార్కింగ్ చేసి లోపలికి వెళ్తారు. వాళ్ళు వచ్చేదాకా రోడ్డుపై ట్రాఫిక్ జామ్. చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల రోడ్డు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ దగ్గర ఏదైనా ఫంక్షన్ జరిగితే ఫంక్షన్ హాల్ దగ్గర సరైన పార్కింగ్ లేక వచ్చిన వాళ్ళు రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. కనీసం ఫంక్షన్ హాల్ దగ్గర ఒక సెక్యూరిటీ గార్డ్ నియమించుకున్న అక్కడ ట్రాఫిక్ జామ్ కంట్రోల్ చేయవచ్చు. చేవెళ్ల నుంచి ఊరేళ్లకు వెళ్లే ప్రజలు రోడ్డుకి ఇరువైపుల గుంతలు పడడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నా గతంలో కూడా గ్రామస్తులు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ యజమాని జైపాల్ రెడ్డికి చెప్పగా తను నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫంక్షనల్ వద్ద ట్రాఫిక్ జాములు కాకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఊరెళ్ళ గ్రామస్తులు కోరుతున్నారు.ం

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యేను మండల అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా శాలువాతో సన్మానించారు. ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గుప్తా, శ్రీనివాస్, ప్రభు గుప్త, కుంచం నవీన్, విజయ్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సిక్లిగర్ సిక్కు సంగతన్ కి సెక్రటరీ గా ఎన్నికైన హరిదేవ్ సింగ్ మరియు స్పీకర్ గుండా సింగ్

**-శాలువాతో సత్కరించిన గురుద్వారా కమిటీ సభ్యులు**



**కుత్బుల్లాపూర్ ఫిబవరి 2(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో గురుద్వారా కమిటీ సభ్యులు బౌరి అత్తర్ సింగ్, బౌరీ అమృత్ సింగ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సిక్లిగర్ సిక్కు సంగతన్ కి సెక్రటరీగా ఎన్నికైన హరిదేవ్ సింగ్ మరియు స్పీకర్ గుండా సింగ్ కి గురుద్వారా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని, అదేవిధంగా ఎప్పుడు సమస్యల పరిష్కారం కోసం, సొసైటీ అభివృద్ధి కోసం మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ సుభాష్ నగర్ జే సి ఎన్ ట్రాన్స్పోర్ట్ మన్నంగి కిరణ్ రెడ్డి, పల్లా సింగ్,రతన్ సింగ్, కరణ్ సింగ్, దిలీప్ సింగ్, నాన్నక్ సింగ్, అర్జున్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ కిట్ల పంపిణీ

**-మద్ది కర్ణాకర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

కబడ్డీ క్రీడకు సంబంధించిన కిట్లను పంపిణీ చేసిన మద్ది కర్ణాకర్ రెడ్డి 71వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే రంగారెడ్డి జిల్లా జట్టుకు జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు రంగారెడ్డి పురుషుల కబడ్డీ జట్టు ఈనెల 4 తారీకు నుండి 7 ఏడవ తారీకు వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరుగు తెలంగాణ అంతర్ జిల్లాలో పోటీలలో పాల్గొంటుంది మద్ది కర్ణాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా జట్టు నైపుణ్యత తో ఆడి జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు ఎం రవికుమార్ ప్రధాన కార్యదర్శి పి సుధాకర్ రెడ్డి చంద్రమోహన్ ఈ రాజు జి కృష్ణ గౌడ్ వెంకటేష్ గౌడ్ లింగం గౌడ్ గోపాల్ ముదిరాజ్ మద్ది చైతన్య రెడ్డి మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# జననేత ఆగిరెడ్డి జన్మదిన వేడుకలు







**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్**

**చేవెళ్ల ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆగి రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ఉదయం నుంచి ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని ఉన్నత పదవులు పొందాలని ఆయన అభిమానులు కోరారు. చేవెళ్ల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తను ముందు ఉంటారని తనకు తోచిన సాయం అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# గులాబీ వనంగా మారిన జన్వాడ.





**-బీజేపీకి బిగ్ షాక్....భారీ సంఖ్యతో టిఆర్ఎస్ లో చేరిన గౌడిచర్ల వెంకటేష్**

**-మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరికలు**

**శంకర్పల్లి ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**

శంకర్పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో ఆదివారం నాడు బిజెపి నుండి భారీ గా అనుచరులతో బీఆర్ఎస్ లోకి గౌడిచర్ల వెంకటేష్ చేరారు. కోలాటాలు,డప్పుల దరవులు,బాణసంచా మోతలతో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి కి గౌడిచర్ల వెంకటేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి కి భారీ క్రేన్ తో స్వర్గీయ ఇంద్రన్న విగ్రహానికి పూలమాల వేశారు. గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి వెంకటేష్ ను సబితా ఇంద్రారెడ్డి, కార్తిక్ రెడ్డి కలిసి ఆహ్వానించారు. వెంకటేష్ తో పాటు సుమారు వేయి మంది అనుచరులతో బీఆర్ఎస్ లో చేరినారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గ్రామం నుండి ఏకంగా జిహెచ్ఎంసి లో కలపటం ద్వారా జన్వాడ గ్రామ ప్రజల బాధలు వర్ణనాతీతం.. గ్రామ పంచాయతీగా కొనసాగించాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కనీసం మునిసిపాలిటీగా అయిన మార్చిన ఒప్పుకుంటాం కానీ గ్రేటర్ మునిసిపాలిటీ కార్పొరేషన్ లో మార్చవద్దని మొరపెట్టుకున్నామన్నారు. గ్రామమే ముద్దు మునిసిపాలిటీ వద్దు అంటూ ఏకగ్రీవంగా జన్వాడ గ్రామస్తులంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష.అన్నారు. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే...ఎగిరేది గులాబీ జెండానే ప్రజలకు వివరించారు.చేవెళ్ల నియోజకవర్గముతో మా కుటుంబానికి విడదీయరాని అనుబంధం అని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశాము.. కేటీఆర్ పాదయాత్ర చేసిన రోడ్డును నిర్మించుకున్నామని తెలిపారు.అబద్ధాల హామీలతో గద్దెనెక్కి,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. జన్వాడ గ్రామాన్ని ప్రజల కోరిక మేరకు మునిసిపల్ లో కలపవద్దని డిమాండ్ చేశారు.చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తప్పక గెలుపు సాధిస్తాం అన్నారు. జన్వాడ గ్రామంలో మహాలక్ష్మి పేరుతో ఆడబిడ్డ పుడితే 16 వేలు ఇస్తున్న వెంకటేష్ అభినందనీయుడని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువ నేత,జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పి కార్తీక్ రెడ్డి,మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు,శంకర్ పల్లి సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డ, మాజీ జడ్పీటీసీ కె నారాయణ,మాజీ మార్కెట్ చైర్మన్ మానిక్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గౌడిచర్ల నరసింహా,నాగేందర్,కేశం గోపాల్,అశోక్,గౌడిచర్ల రాములు,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,లింగం,ఎజాస్,పి సురేష్,కె శ్రీను,సి హెచ్ వీరయ్య,జాఫర్,ఏ రాములు,నరసింహ రెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,ఫరిద్,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచేలా ఇందిరమ్మ కాలనీని తీర్చిదిద్దుతాం

**-అధ్యక్ష ఉపాధ్యక్షులు నరసింహ శివకుమార్ గౌడ్**
**-మాల్ లో ఇందిరమ్మ కాలని నూతన కమిటీ ఎన్నిక**
**-అందరి సహకారంతోనే ఇందిరమ్మ కాలని అభివృద్ధి**

**యాచారం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**



అందరి సహకారం వల్లే ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి చెందుతుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు కానమోని నరసింహ, దూసరి శివకుమార్ గౌడ్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఇందిరమ్మ కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కానమోని నరసింహ, ఉపాధ్యక్షులుగా దూసరి శివకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారింగ శంకర్, కార్యదర్శిగా ఉత్తర పల్లి మహేష్, కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని కాలనీవాసులు అభినందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం అధ్యక్షా ఉపాధ్యక్షులు మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి కాలనీవాసులు తమను ఎన్నుకున్నారని అందరి సమన్వయంతో కాలనీలో సమస్యల్ని గుర్తించి తద్వారా అభివృద్ధికి సాయశక్తుల ప్రయత్నిస్తామన్నారు. ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా ఇందిరమ్మ కాలనీని తీర్చిదిద్దుతామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహాం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహాం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకనడప్పు సద్దిగట్టు కొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది. దప్పుల దాతలు కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుబ్రమణ్యం ట్రస్ట్ ),ప్రవీణ్ కుమార్ లింగాయత్,బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, బెన్నీ లు ఇట్టి కార్యక్రమంలో రాం చందర్ యం ఇ ఎఫ్ అధ్యక్షులు. ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎం రత్నం ఎంజేఫ్ జిల్లా నాయకులు,పద్మారావు యం ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి, కోహిర్, ఝరాసంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు,బి రవికుమార్, మైకల్,టీంకు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, సుదీష్ కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్, దాస్, రాజేందర్, బబ్లు, బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్దన్, విల్సన్, రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు







**జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షట్బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివాచార్య మహా స్వామి విచ్చే శారు. ముఖ్యవక్తగా మహేష్ స్వామి ప్రముఖ లెక్చరర్ విచ్చేసి వసంత పంచమి యొక్క విశిష్టత తెలియజేస్తూ జీవితంలో మొట్టమొదటిసారి బుడిబుడి అడుగులతో పాఠశాలకు విచ్చేస్తున్నటు వంటి వారికి అక్షర శ్రీకారం చేస్తున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల 16 మందితో ప్రారంభమై నేడు 400 మంది పై చిలుకలు విద్యార్థులు ఉండడం మాణిక్ ప్రభు పాఠశాల సంస్కారం సంస్కృతి ప్రతిభింబిస్తూ విద్యను అందించడం చాలా అభినందనీయమని అన్నారు. అలాగే శివయోగి శివాచార్య మహా స్వామి మాట్లాడుతూ మాఘమాసం పెదుతూనే వచ్చే తొలి పండుగ వసంత పంచమి. వసంత ఋతువు ఆరంభంలో వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధనకు శ్రేష్ట మైనది. సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యా వంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు. అని తెలియజేస్తూ మాణిక్ ప్రభు పాఠశాల ఇంతఘనంగా నిర్వయించి నటువంటి అక్షరాభ్యాస కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సోమా అనిల్ పలకలను బహుకరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేడు పాఠశాలలో అక్షరా భ్యాస కార్యక్రమానికి సుమారుగా 100 మంది చేత అక్షర శ్రీకర కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ ఉపాధ్యాయ బృందం పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గ భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే. డాక్టర్ పి సంజీవరెడ్డి..



**కల్హేర్. 2 ఫిబ్రవరి ప్రజా జ్యోతి..**

నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు వసంత పంచమి రోజు పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ. ఏడుపాయల వన దుర్గ భవాని మాత మంజీర ఒడ్డున భవాని మాత ఎంతో ప్రసిద్ధిగాంచిందని, రాష్ట్రం నీ పంటలతో అల్లాదంగా ఉండాలని ప్రజల సుఖ శాంతులతో. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండేటట్లు దీవెనలు అమ్మాయి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు వివిధ రాష్ట్రాల నుంచి దుర్గామాతను దర్శించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు.

## రేపటి నుంచి సయ్యద్ అబ్బాస్ దర్గా ఉత్సవాలు

**-భక్త జన సందోహం మూడు రోజుల ఉత్సవాలు**

**యాచారం, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**




మండల కేంద్రంలో స్థానిక యాచారం గ్రామంలో ఈనెల 4, 5, 6న మూడు రోజులపాటు హజరత్ సయ్యద్ అబ్బాస్ షాఖాద్రి దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. రేపు మంగళవారం రాత్రి 7 గంటల నుంచి భక్తజన సందోహం నడుమ గంధం ఊరేగింపుగా మొక్కుల చెల్లింపు ఉంటుందన్నారు. ఎల్లుండి బుధవారం ఉదయం 10 గంటల నుంచి భక్తులచే న్యాజ్ (కందూర్లు), అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 6న గురువారం సాయంత్రం 5 గంటలకు దీపారాధనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భక్తులు, ప్రజలు అసంఖ్యాకంగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఒలిమా డిన్నర్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ చైర్మన్

**జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం గ్రామ నివాసి మొహమ్మద్ అష్రఫ్ అలీ కుమారుడు గారి మొహమ్మద్ షకీల్ అహ్మద్ ఒలిమా డిన్నర్ వేడుకలో జహీరాబాద్ పట్టణం లోని దిగ్వాల్ గ్రామంలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో వేడుకలకి హాజరై వరుదుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్.వారితో పాటు ఎంఐఎం సీనియర్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ మొయిద్దీన్ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని యూత్ కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ఎంఐఎం పార్టీ కృష్ణాపూర్ గ్రామ అధ్యక్షులు యునుస్ రాజా మరియు సీనియర్ జర్నలిస్ట్ మినాజ్ భాయ్ బిఆర్ఎస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలతో శోభాయాత్ర




జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము నందు పద్మశాలి కులదేవుడైన శ్రీ భక్త మార్కండేశ్వర జయంతి మాఘ శుద్ధ తదియ శనివారం నాడుపురస్క రించుకొని మన మార్కండేశ్వర మందిర మున ఉదయం 8:30 గంటలకు శ్రీ వేణు భట్ పంతులు ఆధ్వర్యంలో పండాల మార్కండేశ్వర్, వైష్ణవి దంపతులు రుద్ర అభిషేకంకార్యక్రమం జరిగింది. తదుపరి తీర్థ ప్రసాదములు స్వీకరించి 1గంటలకు అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. తదుపరి 6గంటలకు శ్రీభక్త మార్కండేశ్వర స్వామి అశ్వములతో తయారు చేయ బడిన రథములో శ్రీ మార్కండేయ స్వామి విగ్రహము రథము ఉంచి ఊరేగింపు జరిగింది. రాచన్నపేట నుండి హనుమాన్ మందిర్ మార్గం గుండా అంబేద్కర్ సర్కిల్ నుండి భవాని మందిరం వరకు కొనసాగింది. ఇట్టి కార్యక్రమానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ ,ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్, ముఖ్య సలహాదారు దోమల పండరి ,పద్మ రమేష్ , కొండశివ రాజ్, కొడపాక నాగరాజు, బండారి సుదర్శన్, పగిడిమర్రిరాములు, కోస్గిప్రభు పేగడ శ్రీనివాస్, జట్ల శివకుమార్, మరెల్లి వెంకటయ్య, గడ్డం పాండు ,గూడ జగన్, కొప్పెరి లక్ష్మణ్, సగ్గ %శీ%శ్రీనివాస్, సగ్గం విట్టల్ ,గాజుల రాలింగం ,ఇంజమూరి మల్లేశం, చిప్ప సత్యనారాయణ, న్యాయ సలహాదారు కర్దాస్ పవన్ కుమార్ కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జహీరాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి మందిరంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మందిరంలో తెల్లవారు ఝామున గణపతి పూజ, శ్రీ సూక్తం, అభిషేకం, విశేష పంచామృత అభిషేకాన్ని నిర్వహించి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తెల్లవారుఝామున సరస్వతి మందిరం ఎదుట అమ్మవారి పాటలను, భజనలతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వసంత పంచమి సందర్భంగా చిన్నారులతో అక్షరాబ్యా సాన్ని చేయించడానికి పిల్లల తల్లి దండ్రులు అధికసంఖ్యలో వచ్చి అభ్యాసం చేయించారు.

## ఏఐటీయూసీలో చేరిన ఆటో డ్రైవర్స్



నారాయణఖేడ్ , (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 2:

ఆటో డ్రైవర్లు మనూర్ రోడ్డు సంబంధించిన ఆటో డ్రైవర్ల అందరూ ఆదివారం ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరడం జరిగింది .ఆటో కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తాం అన్నారు ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూట గడవని పరిస్థితి ఏర్పడ్డారు అన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు కూడా ఆపాలన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఆటో స్టాండ్ ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు అశోక్,ఆటో డ్రైవర్ నగేష్ ,అరుణ్ గౌడ్, సుధాకర్, శ్రీను, నవీన్, రాజు, దేవాండర్ దత్తు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ కోచ్ పూర్తిచేసిన అభ్యర్థులకు అభినందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి



నారాయణఖేడ్:

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం నుంచి మన మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ ప్రాంతం నుండి రెజ్లింగ్ కోచ్ ఇద్దరు అందులో యం.గణేష్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల తుర్కపల్లి పీటీ మరియు బాణోత్ బాబులల్ తెలంగాణ రాష్ట్రం తరఫున అవకాశం వచ్చిన సందర్భంగా వారి ఇరువురిని శాలువాతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్ శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి







-కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తి విఫలం

-కెసిఆర్ హయాంలో ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట

-మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 2

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిధులు హాజరయ్యారు గౌడ సంఘం సభ్యులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హరీష్ రావు సునీత లక్ష్మారెడ్డి లను గౌడ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం విలేకరులతో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు పెద్దపీట విషమని గుర్తు చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల దశా దిశను మార్చామని అన్నారు ప్రత్యేకంగా ఆలయాలకు నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు కరోనా కాలంలో రైతుబంధు విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు రైతుబంధు చేసామని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేపు మాపు అంటూ కాలం దాటవేస్తుందని ఎద్దేవా చేశారు ఎన్నికల కోసం కొత్త నాటకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుతుందని జనవరి 26న రైతు ఖాతాల్లో రైతు భరోసా టాకీ టాకీ పడుతుందని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ నేటికీ టకీ లేదు టికీ లేదు అని ఎద్దేవా చేశారు పథకాల అమలులో ఎన్నికలను అడ్డం పెట్టుకొని సరికొత్త డ్రామాలు లేవదీస్తుందని ధ్వజమెత్తారు పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, మాజీ ఎంపీటీసీలు సారా స్వప్న కిషోర్ గౌడ్, శంకర్ గౌడ్ , అంజాగౌడ్ ,పెంట గౌడ్, సారా ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత, మాజీ సర్పంచ్ ఎల్లం, సాయ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ మన్సూర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు మహిపాల్ రెడ్డి కొండల్ రెడ్డి కొండల్ రెడ్డి కిరణ్ గుప్తా బెస్త లక్ష్మణ్ అమర్ సింగ్ రాథోడ్, తిమ్మాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కనుల విందుగా విగ్రహ ప్రతిష్ట





-వైభవంగా రేణుకా మాతా కళ్యాణం

-పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ



కొల్చారం( ప్రజాజ్యోతి )

ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి విగ్రహ ప్రతిష్ట రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతీ స్వామి అనుగ్రహం తో వేదమంత్రోత్సాహరణాల మధ్య ప్రతిష్టించారు. మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి లొ ఆదివారం నాడు ఆవాహిత దేవతా పూజలు, హెూమాలు, గర్త, సంస్కారములు, ఉదయం ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త మేష లగ్న మందు యంత్ర ప్రతిష్ఠా, విగ్రహ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ఠా, బలిహరణ, మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమలు చేపట్టిన అనంతరం శ్రీశ్రీశ్రీ రేణుకా మాత కళ్యాణము పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ మంత్రోత్సాహరణాల మధ్య అమ్మ వారి కళ్యాణం జరిపారు , ఆశీర్వచనము, గడపపావనం, అష్టదిగ్బంధనం, పుట్ట ఎల్లమ్మ తల్లి యంత్రప్రతిష్ఠ.సాయంత్రం గ్రామకంఠం లొ ఉన్న పోచమ్మ తల్లికి గౌడ సంఘం ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ పోతరాజుల విన్యాసం, శివసత్తుల పునకాలు,యువకుల నృత్యాలు, డోలు వాయిద్యాల మధ్య అమ్మ దీవించు తల్లి అంటూ పోచమ్మతల్లి కి నైవేద్యంతో పాటు బోనాలను సమర్పించారు.



మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు .సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఉదయాన్నే ఘటాన్ని ఎదుర్కొని గ్రామ పొలిమేర రలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి లందకు డోలు వాయిద్యాలతో వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు కొమ్ముల యాద గౌడ్, పాతూరి వెంక గౌడ్, రాజా గౌడ్, దయాకర్ గౌడ్, చిన్న రాజా గౌడ్, ఆంజనేయులు గౌడ్, సురేష్ గౌడ్, కిష్టా గౌడ్, గిరి గౌడ్, తదితర గౌడ సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

## గౌడ సంఘం సమస్యలను పరిష్కరిస్తా

-గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణా గౌడ్ ఐ-క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 2

గౌడన్నల కోసం అహర్నిశలు పోరాడుతనానీ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆదివారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ జిల్లా అధ్యక్షుడు కృష్ణ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా అధ్యక్ష పదవి గురించి అందరి తో చర్చించిన సమయంలో కృష్ణ గౌడ్ పేరు రావడంతో, సంగం లో ఎవరికి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి వారికి తోడు ఉండడం గమనించామని అందుకే ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునికి ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బరువు బాధ్యతలు అప్పగించి నన్ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు పదవి కట్టబెట్టి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతేకాకుండా ఎల్లవేళలా సంఘానికి సేవకున్నిలా పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, కౌడిపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు పుండరీకం, పాపన్నపేట మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, ఓ రమేష్ గౌడ్ , మనేపల్లి సిద్ది రాములు గౌడ్,దేవులపల్లి చంద్రం గౌడ్, లచ్చా గౌడ్ , నర్సాపూర్ మండల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ , మదాస్ కిష్టగౌడ్, జిల్లా లోని ఆయ మండలాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలి

-మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2:

శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన గుణగారి రాములు కుమారుడు గుణ గారి తారక్ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం తో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడల వల్ల మనోధైర్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని అన్నారు,యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,గౌరీశంకర్,ప్రభు లింగం గౌడ్,వజ్జ శీను,మల్లేష్ యాదవ్,మైనార్టీ యువ నాయకుడు షేక్ అలీ,శేషని ఆంజనేయులు,లస్కర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారుఝూా

## గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా కత్తితో పొడిచి వ్యక్తిని హత్య



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 02:

శివ్వంపేట మండలంలోని టిక్యా దేవమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సామ్య తండాలో మదన్ లాల్ 40 సంవత్సరాలు అనే వ్యక్తినీ ఇంట్లో కి వచ్చి వెనక నుంచి కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు. ఘటన స్థలానికి సీఐ రంగాకృష్ణ క్లూస్ టీం తో చేరుకొని పలు వివరాలు సేకరిస్తున్నారు. శనివారం రాత్రి హత్య జరిగినట్టు గుర్తించారు. ఆదివారం నాడు సాయంత్రం తండావాసులు చూసేసరికి రక్తపు మడుగులో కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు



మనూర్ ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం యన్.జి. హుక్రాణ గ్రామానికి చెందిన మాజీ యం.పి.టీ.సి. సాగర్ సజ్జన్ యొక్క అన్న కూతురి వివాహ వేడుకలో నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్ మరియు మనూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో మనూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలేద్ తదితరులు కలరు.

# పుస్తె మెట్టెలు అందజేత

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 02 :
శభాష్ పల్లి గ్రామానికి చెందిన గుండె సునీతా కూతురు భవాని పెళ్లికి శభాష్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పుస్తె మెట్టెలు అందజేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త.తమ కూతురు వివాహానికి పుస్తె మెట్టెలు అందచేసిన నవీన్ గుప్తకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ,అయ్యగారి యాదగిరి,అయ్యగారి ప్రశాంత్,అయ్యగారి నర్సిములు,గంటా నర్సిములు,వినోద్,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారుద

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :



అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఆదివారం జరిగింది.. స్థానికులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... దుద్దెడ గ్రామానికి చెందిన బూర్గుల నర్సింలు(55)కు దుద్దెడ గ్రామంలో మూడు ఎకరాల వ్యవసాయం ఉండగా అందులో పలుమార్లు బోరు వేసినా నీరు రాకపోవడం, వేసిన పంటలు సరిగా పండకపోవడంతో అప్పుల పాలయ్యాడు. రెండెకరాల భూమి అమ్మినా అప్పులు తీరకపోగ కుటుంబ పోషణ కోసం, కూతురి పెళ్లి కోసం మళ్లీ అప్పులు చేయాల్సి వచ్చింది. దీంతో మనస్థాపానికి గురైన నర్సింలు జనవరి 31వ తేదీ శుక్రవారం రోజున సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇరుగుపొరుగు రైతులు నరసింహులు ఆత్మహత్య విషయం కుటుంబ సభ్యులకు తెలుపగా వారు అతనిని సిద్దిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. కాగా ఆదివారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ నరసింహులు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతు నరసింహులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

జగదేవపూర్: ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి)
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తూంకుంట నర్సారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు చూసి ఇతర పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల కంటే ఎక్కువ హామీలను అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు లోకేష్, యూత్ నాయకులు మనోజ్, మహేందర్ రెడ్డి కుద్దూస్ తత్తేలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను వేతిరేకించండి

చేర్యాల ప్రజాజ్యోతి :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులకు, ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీలకు, చిరు వ్యాపారులకు పూర్తిగా విరుద్ధంగా ఉందని వెంటనే దీన్ని సవరించి బడ్జెట్ను పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల వృద్ధి కోసం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విరుద్ధంగా ఉందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీల మనుగడకు ఆటంకంగా మారిందని మొత్తం సేవారంగం దేశంలో కుదేలైపోయిందని విద్య, వైద్యం, ఉపాధి కరువై కార్మికులకు కనీస వేతనాలు అందగా అల్లాడిపోతున్నారని దేశ సంపదనంతా కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ బడ్జెట్లో కూడా వారికే పెద్దపీట వేయడం సరైనది కాదని రోజు రోజుకు





నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేదలను మరింత పేదలు గా కృంగిపోయే విధంగా, ధనికులకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఈ విధానాన్ని వెంటనే నిలిపివేసి బడ్జెట్ ఫలాలు శ్రామిక వర్గాలకు మేలు చేసే రకంగా ఉండేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, తరిగొప్పుల సిద్దులు పాల్గొన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య



ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక / కుకునూరుపల్లి :
ప్రేమ విఫలమై వ్యక్తి మరణించిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కొండపాక మండల కేంద్రానికి చెందిన మర్కంటి ప్రశాంత్ (29) బీ ఈడి పూర్తి చేసి ఇంటి వద్ద పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ వ్యవసాయం చేస్తున్నాడు. శనివారం నాడు రాత్రి 8:30 గంటలకు బయటకు వెళ్లి వస్తా అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిన ప్రశాంత్ బావి కాడ బావి వద్ద చింతకు ఉరివేసుకొని చనిపోయాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి ఫోన్ ఆధారంగా అందులో ఎవరో అమ్మాయిని ప్రేమించినట్లుగా ఉందని ప్రేమ విఫలం అవడం వల్లే తన కొడుకు చనిపోయాడని మృతుడి తండ్రి ఎల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆనందభరితమైన క్షణాలు



కోహెడ, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):
కోహెడ మండలం, బస్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1997-98 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 27 సంవత్సరాల తర్వాత ఒక్కటిగా సమావేశమైన ఈ తరగతి సహచరులు, తీపి జ్ఞాపకాలను పంచుకుని బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, వారి జీవన ప్రయాణాలను మిత్రులతో పంచుకున్నారు. చిన్ననాటి స్నేహితులను మళ్లీ కలుసుకోవడంతో హర్షాతిరేకాలకు లోనయ్యారు. వారి విద్యా జీవితానికి మౌలికం వహించిన ఉపాధ్యాయులను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

# కొమురవెల్లి మల్లన్న జాతరలో భక్తుల రద్దీ







**-ఆలయ ప్రాంగణంలో మల్లన్న నామస్మరణ**

**కొమురవెల్లి (ప్రజాజ్యోతి):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు మూడు నెలల పాటు కొనసాగుతాయి. ఈ జాతర బ్రహ్మోత్సవాల లో భాగంగా మూడో వారం భక్తులు భారీగా తరలి రావడంతో భక్తుల రద్ద నెలకొంది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు మరియు ఆలయనిర్వహణలో ఉన్న గదులను అద్దెకు తీసుకొని రాత్రికి బస చేసి ఆదివారం వేకువజామునే నిద్రలేచి కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. స్వామివారిని దర్శించుకోవడంతోపాటు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ, గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి అభిషేకాలు, పట్నాలు ,అర్చన, ప్రత్యేక పూజలు ,బోనం ,ఓడి బియ్యం, కేశఖండన గంగిరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీసుకోవడంతోపాటు కోర్కెలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ జాతర ఉత్సవాలలో మహాశివరాత్రి రోజున నిర్వహించే పెద్దపట్నం,అగ్నిగుండాల కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్రంలోని భక్తులతో పాటు మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్,కర్ణాటక ల నుండి భక్తులు అధిక సంఖ్యలో జాతరకొచ్చి మల్లన్నను దర్శించుకుంటారు. కొమురవెల్లి మల్లన్న దర్శించుకునే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ వర్గాలు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈవో కె రామాంజనేయులు, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపర్ డెంట్లు శ్రీరాములు ,సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ ,పాలకమండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు. తప్పిపోయిన బాలుడి అప్పగింతకొమురవెల్లి మల్లన్న జాతరలో చాగల్లు గ్రామం స్టేషన్ ఘనపూర్ కు చెందిన హర్షవర్ధన్ అనే తప్పిపోయిన మూడేళ్ళ బాలుడినీ వారి తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు.

# గోల్డ్ మెడల్ సాధించిన రాయపోల్ విద్యార్థిని గల్వ మానస

**-కష్టపడి చదివిన దానికి దక్కిన ఫలితం**

**రాయపోల్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**




రాయపోల్ విద్యార్థిని బీటెక్ ఫుడ్ టెక్నాలజీ లో గ్రాడ్యుయేట్ పట్ట తో పాటు "గోల్డ్ మెడల్" బంగారు పతకం సాధించి ప్రశంస పత్రాన్ని చెన్నైలోని మధురై కళాశాలింగం యూనివర్సిటీ నుండి 37వ స్నాతకోత్సవం సందర్భంగా కళాశాలింగం యూనివర్సిటీ లో సోమవారం ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ల చెతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రం. అందించి బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ర్యాంకు సాధించిన మానసను వైస్ ఛాన్సర్ అభినందించారు. కాగా మానస పేదరికంలో పుట్టి చిన్నప్పటినుంచి చదువుపై ఎంతో దృష్టి పెట్టి ఏదో ఒక రంగంలో రాణించాలని పట్టుదలతో చదువుకుంది. రెండవ తరగతి వరకు ముబారాస్ పూర్ లో చదువుకొని తర్వాత మంజీరా స్కూల్ గజ్వేల్ లో ఏడవ తరగతి వరకు చదివి తర్వాత సెంటిమేరి ప్రజ్ఞపుర్ పాఠశాలలో చదివి. ఉన్నత చదువులు శ్రీ చైతన్య కళాశాల లో విద్యనభ్యసించి 950 లో మొదటి విభాగంలో ఉతిర్ణత సాధించింది. ఆటూ తర్వాత ఎంబిబిఎస్ కోర్స్ తీసుకునేందుకు నీటుకు ప్రిపేర్ అయి పరీక్షలు రాసినప్పటికీ కొద్ది మార్కులతోనే సీట్ కోల్పోయిన నిరుత్సాహం చెందకుండా చెన్నైలోని మధురై క కళాశాలిం యూనివర్సిటీలో బీటెక్ ఫుడ్ టెక్నాలజీ చదవడానికి ఎంట్రన్స్ పరీక్ష రాసి సీటు రావడంతో ఆ కళాశాలలో చేరింది నాలుగు సంవత్సరాల కోర్సులో ఎప్పుడు ప్రథమ ర్యాంకును సాధించింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని గల్వ మానస నెరవేర్చడం పట్ల వారి తల్లిదండ్రులు గల్వ మహేందర్ రెడ్డి. గల్వరేఖ, గ్రామస్తులు, మండలంలోని నాయకులు అభినందించారు. - ఫుడ్ టెక్నాలజీ రంగంలో పరిశోధనలే నా లక్ష్యం. - దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఎదుగుదలకు కృషి చేస్తా - పేదలకు సేవ చేస్తా గల్వ మానస... తనకు చిన్నప్పటినుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని గోల్డ్ మెడల్ స్థాయికి వెళ్లేందుకు తమ తల్లిదండ్రుల ప్రోత్సహం ఎంతో ఉందన్నారు. బీటెక్ ఫుడ్ టెక్నాలజీ తరువాత విదేశాలలో మాస్టర్స్ పోస్ట్ గ్రద్యుయేషన్ చేయాలని ఉందని. కానీ ఆర్థిక పరిస్థితుల వలన చేయలేకపోతున్నానని, ప్రభుత్వం చొరవతో విదేశీ విద్యకు స్కాలర్షిప్ అందిస్తే లేదా మానవతావాదులు. దాతలు సహకరిస్తే విదేశాలకు వెళ్లి ఎమ్మెస్ పూర్తి చేసి ఫుడ్ టెక్నాలజీ రంగంలో పరిశోధనల నిర్వహణ తో అటు దేశానికి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించి గ్రామీణ ప్రాంత యువతి యువకులకు ఉపాధి కల్పించడంతోపాటు లో పేద ప్రజలకు సేవ చేయాలన్నది తన లక్ష్యమన్నారు.

# లక్ష డప్పులతో మన గుండె చప్పుడు వినిపిద్దాం..



**రాయపోల్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి లక్ష డప్పులతో మన గొంతు వినిపించాలని పాత్రికేయులు ఉషనగల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్కల్, వడ్డేపల్లి, రామార%శీ% గ్రామాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గుంతుకలు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కాకపోవడంతో మాదిగ, మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వేల గొంతులు,లక్ష డప్పుల మోతలతో ఈ నెల 7న హైదరాబాదులో జరిగే బారి బహిరంగ సభకు మండలంలోని మాదిగ జాతి మొత్తం తరలిరావాలన్నారు. అంతకుముందు వడ్డేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిరంజీవి, ఉపాధ్యక్షులుగా బండ్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా అంకగళ్ల రమేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నే గణేష్ ప్రజాకలం,రవి, పరశురాములు, దాసు, లక్ష్మణ్, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు రామభక్తికి ఘన సన్మానం

**-సన్మానించిన లయన్స్ క్లబ్ రీజీయన్ చైర్మన్ గోలి సంతోష్**




**రాయపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో గత కొన్ని సంవత్సరాల నుండి విశేష సేవలు అందిస్తున్న వారిని ఆదివారం నాడు ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు చైర్మన్ గోలి సంతోష్ . అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో గత కొన్ని సంవత్సరాలనుండి నిర్విరామంగా చేస్తున్న శ్రీరాముని సేవ అద్భుతం అని కొనియాడారు.ఐచేస్తున్న సేవను గుర్తించి మమ్మల్ని ఇలా సభావేదిక పై పిలిచి సన్మానం చేయడం గోలి సంతోష్ గొప్పతనానికి ఋణపడి ఉంటానని రామకోటి రామరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్, పరమేశ్వర్ చారి, ఎల్లం రాజు, పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి కూలీలకు రెండు లక్షల ప్రమాద భీమను 10 లక్షల వరకు పెంచాలి

చిన్నకోడూర్ ,జనవరి 2 ( ప్రజా జ్యోతి):

గ్రామీణ ఉపాధి కూలీలకు రెండు లక్షల ప్రమాద బీమాను 10 లక్షల వరకు పెంచాలికేంద్ర బడ్జెట్ లోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచకపోవడం ఉపాధి కూలీలను దగా చేయడమే ప్రభుత్వం చేస్తుందన్నారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఒక్క రూపాయి కూడా పెంచలేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ జాబ్ కార్డు గల 14.5 కోట్ల కుటుంబాలు ఆర్థికాలికి గురికాకుండా తప్పుతుందని పేర్కొన్నారు 100 రోజుల పని దినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పిస్తున్నారు చట్టాన్ని ఎత్తివేసే కుట్ర పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ ను సవరించి రూ మూడు లక్షల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు ప్రస్తుతం కూలీలు అమలవుతున్న రెండు లక్షల ప్రమాదం 10 లక్షల పెంచాలని రైతు బీమా మాదిరిగానే కూలీల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న మన్నారు.

## ఎంపిక చేసిన గ్రామాలకే ప్రభుత్వ పథకాలు - మిగతా గ్రామాలకు ఎగనామా?



కోహెడ, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

కోహెడ మండలంలో ప్రభుత్వ పథకాల అమలుపై రాజకీయ వివాదం రాజుకుంది. “ప్రభుత్వం కొన్ని గ్రామాలను మాత్రమే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మిగతా గ్రామాలను విస్మరిస్తుందా?” అని బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాంకాల రమేష్ ప్రశ్నించారు. రమేష్ మాట్లాడుతూ, “రైతు భరోసా పథకం కింద మొదట 15 వేలు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు 12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాట తప్పింది. ఇప్పటికీ రైతులకు పూర్తి సహాయం అందలేదు” అని విమర్శించారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా, ఇప్పటికీ వారికి ఇళ్లు లభించలేదు. ఎంపిక చేసిన గ్రామాలలోనే పథకాలు అమలు చేస్తారా? లేక అన్ని గ్రామాలకు విస్తరిస్తారా?” అని ప్రశ్నించారు.కెసిఆర్ పాలనలో రైతుబంధు అమలు అవుతూ రైతుల ఖాతాల్లో ఏకకాలంలో నిధులు జమ అయ్యాయి. కాని ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమవుతోంది అని ఆయన ఆరోపించారు.తెలంగాణ ప్రజలు నమ్మి అధికారం అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీల అమలుపై దృష్టి సారించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజమైన పేదలకు ఇళ్లు, రైతులకు వాగ్దానించిన భరోసా అందించాలి అని రమేష్ డిమాండ్ చేశారు.

## గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి అనే సిద్ధాంతం తోనే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





మోమిన్ పేట్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)

వికారాబాద్ చేవెళ్ల పార్లమెంట్ లో ఉన్న నియోజకవర్గాలకు నాలుగు కోట్ల 50 లక్షల నిధులు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కేంద్రం నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండలంలోని మేకవనం పల్లి గ్రామం నందు సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు గారు దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు మండలం అధ్యక్షుడు ఆశిరెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. జె కె యం ఆర్ ఫౌండర్ రాములు మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు భుజంగ రెడ్డి మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మోమిన్ పెట మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి జే.సంగారెడ్డి ఈ.విట్టల స్వామి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ గారు,మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య శ్రీశైలం గౌడ్ బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి ప్యాట శంకర్ జి యాదగిరి రాములు పి.నితీష్ రెడ్డి కే.సంతోష్ రెడ్డి కే. శ్రీనివాస్ జె.వెంకట్ గౌడ్ వి.సంతోష్ కుమార్ కోటిపల్లి శ్రీనివాస్ టి. సుభాష్ గౌడ్ జై.కిరణ్ కుమార్ గారు, జి మహేష్ న్.రాజేష్ గారు, జె కిరణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# ఏడుకొండల స్వామి కి ఏడువహన సేవలు :

-రథసప్తమి వేడుకలో భాగంగా

కొడంగల్ ఫిబ్రవరి 0 2 ప్రజా జ్యోతి న్యూస్ :

పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వికారాబాద్ జిల్లా లోని కొడంగల్ శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో (04.02.2025) రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త నందారం శ్రీనివాస్ గుప్తా తెలుపుతూఎరథసప్తమి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు (లిసప్త) ఏడు వాహనాలపై భక్తులకి దర్శనం ఇస్తారు. లిరథసప్తమి ఉత్సవాలను ఒక రోజు బ్రహ్మోత్సవం అని అంటారు తెలియజేస్తూ ఉదయం 5: 00 వాయిద్యం 6:00 సుప్రభాతం7:00 తోమాల సేవ , అర్చన, గంటా 8:00 సూర్యప్రభ వాహనంపై సూర్యనారాయణ మూర్తి గా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారన్నారు 8:30 చిన్న శేష వాహనంపై చిద్విలాసంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారు. 9:00 గరుడ వాహనంపై కలియుగ దేవుడుగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారు. 9:30 హనుమంత వాహనంపై శ్రీరామచంద్ర మూర్తి గా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారు 10: 00 లకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి రథసప్తమి సందర్భంగా విశేషంగా పాలు,పెరుగు తేనె పసుపు చందనం వంటి సుగధద్రవ్యాలు తో ఘనంగా అభిషేకం నిర్వహిస్తారని . సాయంత్రం 4:00 కల్పవృక్ష వాహనంపై శ్రీ కృష్ణ అవతారం లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారు. 5:00 సర్వభూపాల వాహనంపై శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారు. 7:00 చల్లని కాంతుల లో చంద్రప్రభ వాహనంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం ఇస్తారుని ఈ యొక్క వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ దేవదేవుని కృపకు పాత్రులు కాగలరని ధర్మకర్త నందారం మిడిదొడ్డి శ్రీనివాసులు గుప్తా తెలిపారు.ం



## బీఆర్ఎస్ బాస్ ను కలిసిన పైలట్



తాండూర్ ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి :-

భారతీయ రాష్ట్ర సమితి( బిఆర్ఎస్ పార్టీ) అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,ఆయన సోదరుడు రితేష్ రెడ్డి లు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు అసెంబ్లీ స్థానంను మరల కైవసం చేసుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించి ఇక్కడి నుంచే పునాది వేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

## లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలి :

కొడంగల్ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :



ఈనెల ఏడవ తారీఖున మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్ సోమశేఖర్ మాదిగ కోరుతూ మాదిగ , మాదిగ ఉపకులలు అధిక సంఖ్యలో హైదరాబాదులో తలపెట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఎమ్మార్పీఎస్ నాయకులు దస్తప్ప మాదిగ దాము మాదిగ అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వచ్చి కేటీఆర్ చిల్లర రాజకీయాలా...?



- కేటీఆర్ రోడ్ షో ల పేరుతో కామెడీ షో
- రేవంత్ రెడ్డి అంటే పోరాటం.. నమ్మకం.. విజన్..
- కేసీఆర్ అంటే నమ్మక ద్రోహం.. ఫామ్ హౌస్... గడిల పాలన..
- ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

**పరిగి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):**

నియోజకవర్గం దాష్యానాయక్ తాండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వచ్చి కేటీఆర్ చిల్లర రాజకీయాలు మాట్లాడిపోయాడని డిసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణము లోని తన నివాసంలో ఆదివారం డిసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్ బతుకంతా రాజకీయం చేయడమే అని, ప్రజలు చిత్తు చిత్తుగా రెండు ఎన్నికల్లో ఓడించినప్పటికి సిగ్గు లేకుండా కేటీఆర్ రోడ్ షో ల పేరుతో కామెడీ షో చేస్తున్నాడని అన్నారు. పార్టీని బతికించడానికి కేసీఆర్ కుటుంబం నానాపాట్లు పడుతోందని, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా చూశారు..పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పారిపోయేలా చేస్తారని అన్నారు. కేసీఆర్ హిస్టరీ... రేవంత్ రెడ్డి లాటరీ అంటు కేటీఆర్ సొల్లు వాగుడే అని, కేసీఆర్ చరిత్ర అంతా తెలిసే జనం ఫామ్ హౌస్ లో కూర్చొబెట్టారని అన్నారు. తెలంగాణ ఉద్యమం పేరు తో కేసీఆర్ చేసిన నిర్వాకాలన్ని చరిత్రలో సాక్ష్యాలతో సహా ఉన్నాయని కేటీఆర్ కు కావాలంటే కేసీఆర్ చరిత్ర చెపుతాం అని ఎమ్మెల్యే సవాలు విసిరారు. రేవంత్ రెడ్డి లాటరీ లో సీఎం కాలేదని, మిమ్మల్ని ప్రజాస్వామ్య పద్ధతిలో కుర్చీ నుంచి లాగి సీఎం అయ్యారని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసీఆర్ నిలబెట్టాడని కేటీఆర్ అంటున్నాడు కేటీఆర్.. కవిత లిక్కర్ స్కాం తో తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లారని ఇప్పుడు కేరళలో కూడా రాష్ట్ర ఆత్మగౌరవం గురించి చర్చ జరుగుతోందని అన్నారు. అదేవిధంగా ఫార్ములా ఈ రేస్ వ్యవహారంతో నువ్వు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయంగా మంటగలిపారని అన్నారు. కేసీఆర్ కొడితే అలా ఉంటుంది...ఇలా ఉంటుందని కేటీఆర్ బడాయి కబుర్లు చెపుతున్నాడని, మా రేవంత్ రెడ్డి కొట్టిన దెబ్బకు మీరంతా మూలకు పడుకున్నారని.. ఫామ్ హౌస్ ల్లో , గెస్ట్ హౌస్ ల్లో రెస్ట్ తీసుకుంటున్నారని అన్నారు. ఇక సినిమా చూపిస్తానని కేటీఆర్ అంటున్న కేటీఆర్.. సినిమా చూపించడం కాదు.. నీ సినిమా కు మా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎండ్ కార్డు వేశారని అన్నారు. రైతులకు రైతు బంధు కింద 72 వేల కోట్ల రైతులకు ఇచ్చామని, 28 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెపుతున్నా కేటీఆర్..నువ్వు పదేళ్లలో చేసింది మేం ఒక్క ఏడాదిలోనే చేసి చూపించాం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి యేడాదిలో రైతుల సంక్షేమానికి 62 వేల కోట్లు ఖర్చు



చేశామని, 23 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, రైతు భరోసా కింద ఏడాదికి 12 వేలు ఇస్తున్నాం, వ్యవసాయ కూలీలకు యేడాదికి 12 వేలు, ఒకేసారి 10 వేల కోట్ల రైతుల ఖాతాలో పడబోతున్నాయని తెలిపారు. జనవరి 26న ఒకే సారి నాలుగు పథకాలను అమలు చేశామని.. రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. కేటీఆర్ నువ్వెన్నిదప్రదక్షిణలు చేసినా మీ ఖేల్ ఖతం .. పంచాయతీ ఎన్నికల్లో మీ పార్టీ ఖాళీ కావడం ఖాయం అని అన్నారు. పార్లిమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాని బిఆర్ఎస్ పార్టీ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కారణ కార్యక్రమము వంకపెట్టుకొని పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వల్ల వికారాబాద్ జిల్లా ప్రజలకు అన్యాయం చేశారని, జోగులాంబ జోన్ లో కలిపి ఇప్పుడు రంగారెడ్డి జిల్లా నుండి విడదీసి నిధులు లేని ఎడారి జిల్లాగా మార్చిన మీరు మా జిల్లాకు వచ్చి ఏం మొఖం పెట్టుకొని మాట్లాడుతున్నావ్ కేటీఆర్ అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. మా ప్రాంతానికి నీళ్లు ఇయ్యాలే నిధులు ఇయ్యాలే మీరు మా ప్రాంత ద్రోహులు అని ఆరోపించారు. లగచెర్ల లో కలెక్టర్ పై దాడి చేసిన చరిత్ర మీది మీ మాజీ ఎంఎల్ఎ నరేందర్ రెడ్డి సూత్రధారుడని, గతం లో మీరు 10 యిండ్లలో దఫాలుగా దోమ మండలానికి చేసిన రుణమాఫీ అసంపూర్తి గా చెసి ఎగొట్టారని ఆరోపించారు. మేము ఒక సంవత్సరం లోనే 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని.. ఒక పరిగి నియోజకవర్గానికి 300 కోట్ల రూపాయల రుణమాఫీ అయ్యిందని తెలిపారు. ఈ నెల 31 వరకు రైతు భరోసా కోసం అప్లికేషన్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చాం అది పూర్తి అయింది రైతు భరోసా అతి త్వరలోనే అందరి ఖాతాల్లోకి వేస్తాం అని తెలిపారు. భూమిలేని వారికి ఉపాధి హామీ లో 20 రోజులు పని చేస్తే 12000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని, పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే శరవేగంగా అభివృది పనులు జరుగుతున్నాయి.. నేవీ రాడార్, రైల్వే లైన్ , నాలుగు లైన్ల రహదారులతో ఒక సంవత్సరంలోనే అభివృద్ధి దిశగా దూసుకోపోతుంది అని తెలిపారు. గత పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరు మా గ్రామం శివారెడ్డి పల్లి అభివృధి గురించి మాట్లడుతున్నారని, ఒకే దఫాలో 240 మందికి 1.66 కోట్ల రుణమాఫీ కేవలం మా శివారెడ్డి పల్లి గ్రామంలోనే చేశాం అని ఎమ్మెల్యే తెలిపారు. మీరు మొత్తం పదెండ్లలో 20-30 లక్షల రుణమాఫీ కూడా చేయలేదని, కేటీఆర్ నువ్వా శివారెడ్డి పల్లి గ్రామానికి రా మీ పదేండ్ల పాలన లో మీరు మా గ్రామానికి చేసిన రుణమాఫీ ఎంత మేము కేవలం ఒక్క సంవత్సరంలోనే మీరు చేసిన రుణమాఫీ ఎంత మాకంటే మీరు ఎక్కువ చేస్తే దేనికైనా సిద్ధం అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు పరశురాం రెడ్డి, ఆంజనేయులు, సీనియర్ నాయకులు కడుమూరు ఆనందం, మండల అధ్యక్షులు అశోక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వైస్ చైర్మెన్ అయూబ్ , మహిపాల్, సర్వర్, యేజాస్, రాజపుల్ల రెడ్డి, టౌర్య నాయక్, మాధవ్ రెడ్డి, జగన్, రవి నాయక్, సుల్తాన్, షహీద్, నరేష్, రవికాంత్, చెన్నయ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండు సున్నా



- బడ్జెట్లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం
- తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం
- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సిములు గౌడ్

**బషీరాబాద్ జనవరి 02 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ అన్నారు . ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు ఉంటేనే ప్రజలు గుర్తుకొస్తారా, ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి ఎంపీలు సాధించిన ఘన కార్యము ఇదేనా పూర్తిగా వైపాలెం చెందారని తెలంగాణ ప్రయోజనాలకు విలువ లేదా అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమీకృత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని పేర్కొన్నారు ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని అన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి చిత్రపటానికి చెప్పుల దండ వేసి అవమానించడం అప్రజాస్వామికం




**చేర్యాల ప్రజాజ్యోతి**

మండలం లోని తాడూరు గ్రామం లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అవమానకరంగా వ్యవహరించి చిత్రపటానికి చెప్పుల మాల వేయడం అప్రజా స్వామీ కమని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకలాభరణం నరసయ్య ఆదివారం రోజున చేర్యాల పాత బస్టాండ్ ఆవరణలో వకుళాభరణం నరసయ్య పంతులు బిఆర్ఎస్ నాయకులు పురుమ వెంకటరెడ్డి, బిజెపి నాయకులు బూరుగు సురేష్ గౌడ్, సిపిఎం నాయకులు కొంగరి వెంకట మావో,టిడిపి నాయకులు మిట్టపల్లి నారాయణరెడ్డి, టిఎంఆర్పిఎస్ నాయకులు భూమి గారి రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండాను వేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చేతికి గాయమైన బాలు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మోమిన్పేట్ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పెట్ మండల టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాలు చేతికి గాయమైన విషయం తెలుసుకొని విశ్రాంతిలో ఉన్నారని వారి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు వారిని పరామర్శించి చిన్నచిన్న గాయాలకు భయపడవద్దని ధైర్యంగా ఉండాలని వారు సూచించారు అనుకోని పరిస్థితుల్లో ఏదో ఆటంకాలు జరిగి గాయాలయే విషయం మనందరికీ తెలుసు బైక్ పైన కారు పైన వెళ్తుంటాం అకస్మాత్తుగా కొన్ని ఆటంకాలు జరుగుతుండటం సహజమే కానీ ఆటంకాలు జరగకుండా ఉండాలని విషమ పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలోకి వెళ్లి చికిత్స చేయాలని వారు కోరారు దగ్గరలో ఉన్న హాస్పిటల్ కు తొందరగా వెళ్లి ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ మాజీ విష్ణువర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోపాల్ మాజీ సర్పంచ్ శ్రీరాములు కృష్ణారెడ్డి మండల యువజన విభాగం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి నాయకులు ప్రతాప్ రెడ్డి బిచ్చన్న అనూప్ రెడ్డి వీరేశం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా సిపిఎస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక ::



కొడంగల్ ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి న్యూస్ :

తెలంగాణ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ టీజీ సిపిఎస్ ఈ యు (TG CPS EU) వికారాబాద్ జిల్లా CPS యూనియన్ ఉద్యోగ, ఉపాధ్యాయ సమావేశంలో ఈరోజు రాష్ట్ర TGCPSEU అధ్యక్షులు లింగమొళ్ళ దర్శన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జరిగిందని ఇట్టి సమావేశంలో సి పి ఎస్ సంఘ ఆవిర్భావం ఆవశ్యకత మరియు సంఘము బలోపేతం గురించి మరియు పాత పెన్షన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడం పై చర్చించడం జరిగిందని ఇల్లూరి క్రాంతికుమార్ తెలిపారు. ఇట్టి సమావేశంలో ఫ్యామిలీ పెన్షన్ లోని లోపాలు,ప్రభుత్వం చెల్లించే మ్యాచింగ్ గ్రాంట్స్ జమ కాకపోవడం ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరుస్తున్న UPS గురించి, సి పి ఎస్ ఉద్యోగులకు సంబంధించిన విషయంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని త్వరలో వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం నందు వికారాబాద్ జిల్లా నూతన టీజీ సీపీఎస్ ఈయు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఈ కార్యక్రమంలో TPUS జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి TS UTF నాయకులు బసప్ప SGTU జిల్లా అధ్యక్షులు SRINIVAS REDDY పాల్గొన్నారు. జిల్లా నూతన కార్యవర్గం కార్యవర్గం రాజ్ కుమార్ జిల్లా అధ్యక్షులు, ఇల్లూరి క్రాంతి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి , నరసింహ రాజు వైస్ ప్రెసిడెంట్ , ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ సుందర్ , అసోసియేట్ ప్రెసిడెంట్ రవీందర్ , సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ట్రెజరర్ అనిల్ , తిరుపతి, రాజారత్నం, ఈసీ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.

## వివాహాది శుభకార్యాలలో పాల్గన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి):

పరిగి నియోజకవర్గంలో జరిగిన వివిధ వివాహాది శుభకార్యాలలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వివాహాది శుభకార్యాలలో మాజీ శాసనసభ్యుల తోపాటు పరిగి బిఆర్ఎస్ మండల అద్యక్షులు ఆంజనేయులు, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, నాగేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





యాలాల్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి

అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ రక్తమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం తాజా మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, యువ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహోత్సవాలు వైభవంగా జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామం సుభిక్షంగా ఉండడం కోసం గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి మూడుపులు సమర్పించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో గ్రామాభివృద్ధికి ముందుండడమే కాకుండా గ్రామ దేవతల దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటామన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ దేవతల వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకుంటున్నామన్నారు. గ్రామంలో నిర్వహించిన బోనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజుల విన్యాసాలు చూపరులను కట్టిపడేసాయి. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురువ అంజిలప్ప, సంగెం మహిపాల్, అడ్వకేట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామం మద్యం మనకొద్దు.



ధారూర్ ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గత 10 సంవత్సరాలుగా మద్యపాన నిషేధం అమలవుతున్నది. ఈ గ్రామాన్ని ఆదివారం నాడు సందర్శించిన దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గ్రామంలోని యువతను అభినందిస్తూ ఈ మంచి కార్యానికి నాందిపలికిన వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ....వికారాబాద్ జిల్లాలో మద్యం నిషేధం జరుగుతున్న గ్రామాల్లో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు సందర్శించడం, ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పులిమద్ది గ్రామం మండలంలోని ఘట్టే పల్లి గ్రామాన్ని కూడా సందర్శించడం జరిగింది. మా గ్రామాన్ని కూడా సందర్శించండని కోరగా మన గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు. ఇన్ని రోజులు మేము చేస్తున్నదాన్ని వచ్చి గుర్తించటం మాకు చాలా ఆనందంగా ఉంది. నేడు ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృశ్య ఎక్కువ శాతం మంది మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోయి కుటుంబాల మధ్య గొడవలు జరిగి రోడ్డుపాలవుతున్నారు. మా గ్రామంలో 2014- 2015 వ సంవత్సరంలో సారాయి అమ్మే వాళ్ళని ఈ సారాయి అమ్మకం 24 గంటలు అందుబాటులో ఉండి కుటుంబాల మధ్య గొడవలు జరిగి చాలామంది నష్టపోయారని కూడా తెలపడం జరిగింది. మా గ్రామంలో పీర్ల పండుగ రోజు సారాయి అమ్మే దుకాణాలపై దాడి చేసి గ్రామస్తుల పైన కూడా దాడి చేయడం జరిగిందని చాలా పెద్ద గొడవ జరిగిందని అనంతయ్య చెప్పడం జరిగింది. ఇలా జరిగిన తర్వాత ఆ గ్రామ పెద్దలు యువత అంతా కలిసి గ్రామంలో ఎక్కడ సారాయి అమ్మ రాదని తీర్మానం చేయడం జరిగింది. సారాయి అమ్మకం నిషేధం తర్వాత గ్రామంలో షాపుల్లో మద్యం అమ్మకం మొదలు అయింది. మద్యపానాన్ని కూడా నిషేధించాలని గ్రామ పెద్దలు యువత అంతా కలిసి 2014వ సంవత్సరంలో గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో 50,000 రూపాయల జరిమానా మద్యం తాగిన 5000 రూపాయల జరిమానా అని తీర్మానించి ధారూర్ పోలీస్ స్టేషన్ వెళ్లి చెప్పి గ్రామంలో తీర్మానాన్ని అమలు చేయడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ గ్రామంలో అందరూ తీర్మానానికి కట్టుబడి ఉన్నారు. మా గ్రామంలో ఉన్న ఎక్కువ శాతం మంది యువత మద్యం విక్రం చేయకుండా ఎవరు మద్యం తీసుకోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొని ఊరిలో అందరూ మంచిగా కలిసికట్టుగా ఉండేలా చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తదుపరి దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి. మాట్లాడుతూ............ వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అని తెలిపారు. మద్యానికి ఎక్కువ శాతం యువత బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలి అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ రుద్రారం గ్రామంలో యువత మద్యపాన నిషేధం విధించి చాలా మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల యువత దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని యువత నిర్వహించడం వల్ల చాలా గ్రామాల్లో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి. మోహన్ రెడ్డి. జి యాదగిరి. ప్యాట శంకర్. సుధకర్ ఆచార్య. విజయలక్ష్మి వెంకటయ్య. రామచంద్రయ్య అనిల్ కుమార్. బి వెంకటయ్య గోరయ్య. కే శ్రీనివాస్. జి మల్లేష్ గ్రామ పెద్దలు మరియు యువత మరియు మహిళలు పాల్గొన్నారు.

# మొరంగపల్లి లో MPL క్రికెట్ టోర్నమెంట్



-టోర్నమెంట్ దాత నీలి మహేందర్ ముదిరాజ్

-సీజన్ 3 విన్నర్స్ లెవెన్ స్టార్ లయన్స్ జట్టు మొదటి బహుమతి 5000

-రెండవ బహుమతి 3000



మోమిన్ పెట్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి )

మోమిన్ పేట్ (స్నేహిత ఎక్స్ ప్రెస్) వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ని మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు నాలుగు జట్లుగా ఏర్పడి టోర్నమెంట్ ఆడారు. ఈ టోర్నమెంట్ ని బిజెపి నేత మహేందర్ ముదిరాజ్ తన సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శాలను పునికి పుచ్చుకొని ఆయన స్ఫూర్తితో వివిధ రకాల క్రీడలను మహేందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్నాడు. తన సొంత గ్రామమైన మొరంగపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా సొంత నిధులతో క్రీడలు నిర్వహించడం పట్ల యువకులకు మానసికొల్లాసం మరియు శారీర దృఢత్వం మెరుగుపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో తను ముందుకు వెళుతున్నట్లు మహేందర్ తెలిపారు. మునుముందు కూడా ఇలాంటి క్రీడలు నిర్వహించి యువకులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిలోని సృజనాత్మకతను మెరుగుపరుచుకునేలా ప్రోత్సహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం కోసం కొనసాగుతున్న దీక్షలు వంటవార్పులు

-గ్రామపంచాయతీ 10 శాతం భూమిలో మైదానం ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదు గ్రామ యువత

జడ్చర్ల ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి రెయిన్బో వెంచర్ లో రావాల్సిన 10 శాతం భూమిలో క్రీడ మైదానమ్ము ఏర్పాటు చేయాలని గ్రామ యువత చేపడుతున్న దీక్షలు నిరసన కార్యక్రమాలు గత వారం రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే ఆదివారం మండల కేంద్రంలోని ఈధమ్మ దేవాలయం వద్ద యువకులు క్రీడాకారులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇందుకు గ్రామస్తులు యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యువతకు సంఘీభావం తెలిపిన మండల పిఎసిఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. నేటి సమాజంలో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం అవసరమని అందుకు ప్రత్యేకమైన క్రీడా మైదానం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని. అందుకు గ్రామంలో గ్రామపంచాయతీకి రావాల్సిన న్యాయబద్ధమైన 10% భూమిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. క్రీడ మైదానం కొరకు




గ్రామ యువత చేపడుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అవసరమైతే న్యాయబద్ధంగా నాయన పోరాటానికి తాము సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఈదమ్మ తల్లికి సమర్పించారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద వంటావార్పు చేసి గ్రామస్తులకు భోజనాలు వడ్డించారు. దీక్ష చేపట్టిన వారిలో గ్రామ యువత క్రీడాకారులు యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మా ఎమ్మెల్యే పట్టించుకుంటలేడు...



-హామీలు అమలైతలేవూ..విసుగు చెంది కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

-కాంగ్రెస్ పార్టీ వీడి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో చేరిక

జడ్చర్ల : ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన పథకాలు, గ్యారంటీలు అమలు కావడంలేదని గ్రామాల్లోకి వెళ్తే ప్రజలు తమను నిలదీస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల పట్టణం శ్రీరాంనగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికి నెరవేర్చలేదని , జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కార్యకర్తలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. తమను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ లో ఉండడం భావ్యం కాదని భావించి కాంగ్రెస్ పార్టీని వదిలినట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం జడ్చర్ల లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి సమక్షంలో కావాలి కృష్ణ.



ఎగ్బల్, శ్రీనివాస్, యూసుఫ్, హన్మంత్, మెస్త్రీ కృష్ణయ్య పాటు 60 మంది బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య కౌన్సిలర్ చైతన్య కోట్ల ప్రశాంత్ రెడ్డి లత జ్యోతి మాజీ ఎంపీటీసీ భారత్ కుమార్, మారుతీ శేఖర్, హాఫీజ్ ఉర్ రహమాన్, శ్రీకాంత్ ఇంతియాజ్ దానేష్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పిట్టల మురళి, మహమ్మద్ ఇక్బాల్ ఇర్ఫాన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం

-లయన్ తెప్ప శీనివాస్ ఆధ్వర్యంలో ధ్రువ పత్రాలు పంపిణి



నాగర్కర్నూల్, ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి

నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్లో తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు.ఈ బెల్ట్ టెస్ట్ లో విద్యార్థులకు పంచెస్,బ్లాక్స్,కిక్స్,పుంసే,వివిధ భాగాల్లో ప్రతిభ కనపరిచి బెల్టు సర్టిఫికెట్లను సాధించారు. విద్యార్థులు టి.అనన్య శ్రీ,టి.నిత్ శౌర్య,నమృత్, నేహా లు ఎల్లో బెల్ట్ సాధించగగాఎస్.దివిజ, పి.అర్జున్,పి.సాయి,మనస్విని,పి.సాయి మనోజ్ఞ, సుమేధ,సాయి మోక్ష,లు ఎల్లో వన్ బెల్టును,డసి.ప్రణీత్,డి.వెంకటలక్ష్మి గ్రీన్ బెల్ట్ ను కే.రితిక గ్రీన్ వన్ బెల్ట్ సాధించారు.బెల్టులను సాధించిన విద్యార్థులకు జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టార్ స్వాతి చేతుల మీదుగా విద్యార్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు.

# మీడియా అంటే ప్రత్యేక గౌరవం..

- వక్రీకరించి వార్తలు ప్రసారం చేయడం సరికాదు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి):

ఇటీవల జరిగిన ఓ రహస్య సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఉన్నట్లు వస్తున్న వార్త కథనంపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. తాను ఎలాంటి రహస్య సమావేశంలో పాల్గొనలేదని అయినప్పటికీ తాను కూడా సమావేశంలో పాల్గొన్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరైన చర్య కాదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ సృష్టించిన ఒక ఫేక్ వార్తను నిజానిజాలు తెలుసుకోకుండా ప్రచారం చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మీడియా అంటే ఎంతో గౌరవం ఉందని ఇలాంటి తప్పుడు ఆరోపణల కథనాలను ప్రసారం చేసి మీడియాపై ఉన్న గౌరవాన్ని దిగజార్చుకోకూడదని ఆయన సూచించారు.